
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


ఆదివారం 10 మార్చ్ 2024


## రసాయన పరిశ్రమలలో

# కాలుష్యం నియంత్రణకు...

# ప్రత్యేక చర్యలు







- ప్రభుత్వ ప్రైవేటు రంగంలో సంయుక్త ప్లాంట్ ఏర్పాటు.
- కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాల్సిందే

: దామోదర్ రాజనర్సింహ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుతోపాటు కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెర్వు మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో 104.24 కోట్ల రూపాయల తో నిర్మించిన వ్యర్థ జలాల శుద్ధి కర్మాగారాన్ ను శనివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,రాష్ట్ర మంత్రులు, శ్రీధర్ బాబు,కొండా సురేఖ లతో కలిసి ప్రారంభించారు.


వివరాలు 5లో


## బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి భ్రష్టు పట్టించారు

- పెద్ద శంకరంపేటలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన..
- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.






వివరాలు 3లో


## కవులకు కళాకారులకు

# మెట్టినిల్లు..!

ఏడుపాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు






వివరాలు 8లో


## సర్వే నెంబర్ 576

# అక్రమ నిర్మాణాలు





- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులు.
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని కమిషనర్.


అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ మున్సిపల్ అధికారులు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. మున్సిపల లోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ స్థలాలు కోర్టు వ్యవహారంలో ఉన్న ప్లాట్లు భూములు వాటిని పరిరక్షించాలని అధికారులను ఆదేశించిన అధికారులు మాత్రం కలెక్టర్ ఆదేశాలను లెక్క చేయడం లేదు. పటాన్ చెరు నియోజకవర్గం లోని అమీన్ పూర్ మున్సిపాలిలో అక్రమ నిర్మాణాలు జోరు అందుకున్నాయి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని అమీన్ పూర్ సర్వేనెంబర్ 576 పట్టా భూమి లో సుమారు 0.30 గుంటలో పుట్టగొడుగుల్లాగా అక్రమణాలు జరుగుతున్న పట్టించుకున్న నాధుడే లేదు.


వివరాలు 8లో


# అధికారుల..

## నిర్లక్ష్యానికి నిదర్శనం

### ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి




వివరాలు 3లో


## గ్రామీణ మహిళలే దేశానికి ఆదర్శం

-ఎంపీపీ ఉపాధ్యక్షులు శే రిపల్లి యాదగిరి




వివరాలు 4లో

# సమ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ప్రధానం : మేయర్






నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ప్రధానమని, కుటుంబ బాధ్యతతో పాటు సామాజిక, సాంకేతిక విద్య ఉద్యోగ రంగాల్లో మహిళలే ముందుంటున్నారని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి తెలుపారు. శనివారం మయూరి నగర్ కోరుకొండ గ్రౌండ్స్ లో విల్లో వుడ్స్ సెలబ్రేట్ ది చైల్డ్ హుడ్ ప్రీ స్కూల్ డే కేర్ స్కూల్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మహిళల గొప్పతనాన్ని వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భవిష్యత్ లో ఇంకా ఎన్నో రంగాల్లో విజయం సాధించాలని తెలిపారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి, విల్లో వుడ్స్ సెలబ్రేట్ ది చైల్డ్ హుడ్ ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన

# వెంకటేశ్వర్ రావు జీవితం నేటి తరానికి ఆదర్శం

**వెంకటేశ్వర్ రావు 90వ జయంతి సందర్భంగా మహిళా చైతన్యంపై మాట్లాడుదాం రండి ఆవిష్కరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సామాజిక అసమానతలు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన పసుపులేటి వెంకటేశ్వర్ రావు జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు.వెంకటేశ్వర్ రావు 90వ జయంతి సందర్భంగా మహిళా చైతన్యంపై మాట్లాడుదాం రండి పుస్తకాన్ని శనివారం గచ్చిబౌలిలో హెచ్ సి ఏ హెచ్ లో ఇంగ్లీష్ అనువాదన్ని ఏ ఐ కె ఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి.,సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పసుపులేటి వెంకటేశ్వర్ రావు, పి జానిలా, పి సుశీల వారి అవయవదనం చేస్తూ అంగీకార పత్రాలను అమ్మ నేత్ర అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘ వారికి అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ లో సిఐటియు యూనియన్ నిర్మించడంలో అయన కృాఎషి మరువలేనిదని అన్నారు. నిరంతరం కార్యకర్తల అభివృాఎద్ధి కోసం ఆలోచించేవరని అన్నారు. తాను కామ్యూనిస్ట్ గా ఉండడమే కాదని తన కుటుంబం సభ్యులందరిని కామ్యూనిస్ట్ పద్ధతుల్లో పెంచినరాని అన్నారు. మూఢనమ్మకాలకు తన కుటుంభం దూరంగా ఉండే విదంగా పనిచేషారాణి అన్నారు పురుషాదీఖ్యత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారని అన్నారు. మహిళల హక్కుల కోసం పురుషులను చైతన్యం చేయడం సమాజం ముందున్న ప్రధాన కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ మనిషి ఎన్ని సంవత్సరాలు జీవించామనేది కాదని ఎలా జీవించామనేది ముఖ్యమని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటం మహిళల భాగస్వామ్యని పోరాటాల్లోకి తెచ్చిందని అన్నారు పితృాఎశ్వమిక సమాజంలో మహిళల సమస్యలు పరిష్కారం కావని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు కూతుళ్లు పి జానిలా, పి సుశీల, అల్లుడు అశోక్ కుమార్, అమ్మ నేత్ర అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘ వ్యవస్థపాక అధ్యక్షులు గంజి ఈశ్వరలింగం,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జి నర్సింహా రావు,యుటిఎఫ్ సీనియర్ నరహరి,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాద్ రావు,ఏఐడి డబ్ల్యు ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత, రాష్ట్ర కమిటి సభ్యురాలు పి



రామ,సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యం అడివయ్య,,ా రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి వరమ్మ, ప్రగతినగర్ మాజీ సర్పంచ్ శాంతకుమారి వివిధ సంఘాల నాయకులు పార్ధసారథి, రాఘవయ్య,కృాఎష్ణ,అనంతరెడ్డి లతో పాటు వారితో కలిసి పనిచేసిన నాయకులు, పడుపులేటి కుటుంబం సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచేద్దాం : బిజెపి నేత గౌతమ్ రావు పిలుపు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : త్వరలో రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్ల సమావేశాన్ని వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ సోమవారం ( 11 వ తేదీన ) నరేంద్రమోదీ ప్లకార్డులతో మద్దతు తెలపాలని గౌతమ్ రావు సూచించారు. అదేవిధంగా ఈ నెల 12 వ తేదీన కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్న సందర్భంగా నిర్వహించే బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మెళనాన్ని విజయవంతం చెయ్యాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అంబర్ పేట్ అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, నాయకులు చిట్టి శ్రీధర్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ బోర్ ప్రారంభం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గంలోని బోలక్కపూర్ డివిజన్ డిఎస్ నగర్ లో పవర్ బోర్ ను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకనుండి బస్తి వాసులకు మంచినీటి సమస్య ఉండదని బస్తి వాసులకు తెలిపారు. ఈ పవర్ బోర్ కు వస్తున్న కరెంట్ బిల్లు గురించి కూడా బస్తీ వాసుల మీద భారం పడకుండా సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, గోవిందరాజ్, మీడియా ఇంచార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, మహేష్, నర్సింగ్ రావు, దస్తగిరి, మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు

### సాయిస్ ఫిట్‌నెస్ జిమ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



కాప్రా, మేజర్ న్యూస్.. మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని సాయిస్ ఫిట్నెస్ జిమ్ యజమా కంసాని యాది రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చక్రిపురం చౌరస్తా లోని సాయిస్ ఫిట్నెస్ జిమ్లో శుక్రవారం రాత్ర వేడుకలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసే పంపిణీ చేశారు, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఆయన జిమ్ లో శిక్షణ పొందుతున్న పలువురు మహిళలను సత్కరించి, జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలనికి అనుకూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అర్థాగమైన మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటిపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందివుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.. తమ జిమ్ లో మహిళలు శిక్షణ పొందేందుకు ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిస్ ఫిట్నెస్ జిమ్ కోచ్ లు నాగరాజు, కృాఎష్ణ, మహిళలు సునైనా, శ్రీ రాణి, నీహారిక, భావన, శరణ్యం, సాహితి, తేజు, అనంత్ లక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ పండుగ ఏర్పాట్లకు సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా మేజర్ న్యూస్ ..ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం లో శని వారం ముస్లిమ్ మతపెద్దలు తో కలిసి రంజాన్ పండుగా ఏర్పాట్లగురించి ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసీ సంబందిత ఆధికారులు జలమండలి ,శానిటేషన్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో వేంటనే మాట్లాడి రంజాన్ పండుగా ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చేయలని, సంబందిత అధికారులను అదేశించారు ఈ కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు, ఉప్పల్ నియొజకవర్గం మైనార్టీ ఇంచార్జ్ బద్రుద్దీన్ ,అలీమ్ , రహీమ్ ,షరీఫ్ ,ఇమ్రోజ్ ఖాన్ , రఫీక్ ,నయీమ్ ,గౌష్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు .

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేటలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో శనిగలు పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.. రైతులకు మద్దతు ధర కల్పించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో శనిగలు మద్దతు ధర క్వింటాలుకు రూపాయలు 5440.. ప్రొద్దుతిరుగుడు మద్దతు ధర రూపాయలు 6780 చెల్లించడం జరుగుతుందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో వరి యి పంటలో రైతుల వద్ద నుండి తరుగు ఎక్కువగా తీసుకున్నారని.. ప్రస్తుతం అలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మార్క్ ఫెడ్ డి ఎం క్రాంతి .. ఏడిఏ రాంప్రసాద్.. పిఏసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి.. పిఏసిఎస్ సీఈవో రవీందర్.. ఆయా గ్రామాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచి మంగళ హారతులతో స్వామి వారిని దర్శించుకున్నారు . ఆలయ కమిటీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డనీ ఆంజనేయులు ,గడ్డం స్వామి, మాట్లాడుతూ శివుని ఆలయంలో శివనామ స్మరణతో శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి శివనామ స్మరణతో భజన కార్యక్రమంలో ఆలయం మారుమోగిందని అదేవిధంగా ఆడపడుచులు వచ్చి ఆలయంలో భక్తులందరూ జాగారాలు చేశారని అన్నారు. ఆ భగవంతుడు అందర్నీ చల్లగా చూడాలని కోరారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి భ్రష్టు పట్టించారు

- పెద్ద శంకరంపేటలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన..
- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.





పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అప్పుల పాలుచేసి రాష్ట్రాన్ని మొత్తం భ్రష్టు పట్టించారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి విమర్శించారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని ప్రియాంక కాలనీలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల బి.ఆర్ ప్రభుత్వ కాలంలో మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చారని వివరించారు.. గతంలో నారాయణఖేడ్ బై ఎలక్షన్ లో మాజీ మంత్రి హరీష్ రావు ఈ ప్రాంతానికి ఎన్నో అభివృద్ధి పనులకు హామీలు ఇచ్చారే కానీ పనులు మాత్రం చేపట్టలేదని వివరించారు.. ఇప్పటికీ పెద్ద శంకరంపేట నుండి నార్సింగ్ రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు.. అసెంబ్లీ సాక్షిగా బి ఆర్ ఎస్ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారని.. వాటిని ఏమాత్రం నెరవేర్చలేదని పేర్కొన్నారు.. స్థానిక టిఆర్ఎస్ నాయకుల నుండి రాష్ట్రస్థాయి టిఆర్ఎస్ నాయకుల వరకు భూ కబ్జాలు రియల్ ఎస్టేట్ ల రూపంలో అప్రజాస్వామికంగా ధనార్జనకు పాల్పడ్డారని పేర్కొన్నారు.. ఎవరైనా టిఆర్ఎస్ నాయకుల ను ఎదిరిస్తే పోలీసుల తో అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు దక్కిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కు అనుకూలంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్.. మాజీ సర్పంచులు అలుగుల సత్యనారాయణ అంజిరెడ్డి.. ఎంపిటిసి రాజు నాయకులు రాజేందర్ గౌడ్ ఆర్యన్ సంతోష్ కుమార్ . జనార్దన్.. దానం పల్లి నారా గౌడ్.. పెరుమానులు గౌడ్.. దాచా సంగమేశ్వర్.. సాయిలు గంగారెడ్డి.. తదితరులు పాల్గొన్నారు..

# అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం


## ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి



అక్బర్ పేట/ భూనీపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. విద్యుత్ పోతే ఆసుపత్రి ఆవరణ అంతా చీకటే, శుక్రవారం రోజున సాయంత్రం 5 గంటల నుండి రాత్రి సుమారు 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగడం వల్ల ఆసుపత్రి అవరణం అంతా చేకట్లే అలుముకున్నాయి. 24 గంటలు కరంటు ఉండవలసిన ఆసుపత్రిలో కరెంటు కష్టాలతో రోగుల పాలిట శాపంగా మారుతోందన్న విమర్శలు వెలువడుతున్నాయి. ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులలో సైతం గోల్ మాల్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి నెలకొంది. నిరుపేదల వైద్యం పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకో అంటూ ఆరోపణలు వస్తున్నాయి. కరెంటు లేకపోతే రోగులకు, గర్భిణీ లకు, చిన్న పిల్లలకు, పాము కాటు, కుక్క కాటు వంటి వాటికి చికిత్స కోసం ఉపయోగించే మందులు గాని ,వ్యాక్సిన్ గాని ఎలా పని చేస్తాయంటు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలనీ పలువురు కోరుతున్నారు.

# సమరసత సాధించడంలో కళాకారులదే పెద్ద పాత్ర

## సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అందే గ్రామంలో సుమారు 65 మంది కళాకారులకు సామాజిక సమరసత ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సన్మానం చేయడం జరిగింది. రామాయణం, మహాభారతం, భాగవతం వివిధ పౌరాణిక ఇతివృత్తంతో కథలు నాటకాలు భజనలతో సమాజంలో జాగృతి తీసుకువచ్చేందుకు వారు చేసిన కృషి అభినందనీయమని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సన్మాన గ్రహీతలకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ముందుగా తడకపల్లి ఆవాస విద్యార్థులు మరియు స్థానిక హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికురాలు నారాయణమ్మ విచ్చేశారు. హిందూ ధర్మం పట్ల పద్యాలు, కథ గానంతో నారాయణమ్మ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఐక్యత ఉంటేనే ఏదైనా సాధ్యమని.... కులం ప్రజల మధ్య అడ్డుగోడగా కాకుండా, జీవన విధానంలో సహకారం అందించేలా తోడ్పాటు అందించాలని సూచించారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల నరేష్ బాబు జిల్లా కార్యదర్శి సంతోష్ ,సుమన్, పోచయ్య పరశురాములు, సంతోష్, మహేష్ పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా బండ్ల ఊరేగింపు

## వైభవంగా ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పెద్ద శంకరాపేట మండల పరిధిలోని గొప్పోలు ఉమా సంగమేశ్వర దేవాలయం చుట్టూ శనివారం బండ్ల ఊరేగింపు ( శకట భ్రమనోత్సవం) అంగరంగ వైభవంగా నిర్వహించారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు రైతులు తమ ఎద్దుల బండిలను చీరలు రవికలు వేప కొమ్మలు మామిడాకులు కాషాయ జెండాలతో అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు.. దేవాలయంలో మధ్యాహ్నం ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అత్యంత వైభవంగా జరిపించారు.. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు సమీప కోనేటిలో పవిత్ర స్నానాలాచరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు.. ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు యువకులు ప్రజలు జాతర ఉత్సవాలలో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.. పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు..

# గ్రామీణ మహిళలే దేశానికి ఆదర్శం

## –ఎంపీపీ ఉపాధ్యక్షులు శే రిపల్లి యాదగిరి

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంత మహిళలు దేశానికి ఆదర్శమని సిద్దిపేట రూరల్ మండలం ఎంపీపీ ఉపాధ్యక్షులు శేరిపల్లి యాదగిరి అన్నారు. శనివారం మండల పరిధిలోని తోర్నాల, రావురుకుల గ్రామాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు మమత, శిల్ప, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య





కార్మికులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నేడు దేశానికి రాష్ట్రపతిగా ఉన్న ద్రౌపది ముర్ము గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగారని చెప్పారు. అనేక రంగాల్లో మహిళలు తమ ప్రత్యేకతను చాటుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని సూచించారు. గ్రామాలలో వ్యవసాయం చేస్తూ దేశానికి ఆహారాన్ని అందిస్తున్న వారిలో మహిళల సంఖ్య నే అధికంగా ఉంటుందన్నారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని తెలిపారు. మండలంలోని మహిళలు ఏ కార్యక్రమాలు నిర్వహించిన తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావురుకుల స్పెషల్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి హరి ప్రసాద్, మాజీ సర్పంచులు ఏల దేవయ్య, కవితా రవీందర్, ప్రముఖ న్యాయవాది బాబు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ దాత పులిమామిడి రాజు

## –తునికిల తాండాలో విశ్వజ్ఞాని డాక్టర్ బాబా సాహెబ్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు. ఈ రోజు కంది మండలం తునికిల తాండాలో మొదటిసారిగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాయబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొని బాబా గారికి పూలమాల వేసి వారు చేసిన మంచి పనులను స్మరించుకున్నారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ అంబేద్కర్ గారు మన దేశానికి ఎంత గానో సేవ చేశాడని, మన భారత రాజ్యాంగాన్ని రచించి మనకు మంచి మార్గాన్ని అందించిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. తదుపరి అడిగిన వెంటనే విగ్రహానికి అయ్యే మొత్తానికి ఆర్థిక సహాయాన్ని అందించినటువంటి పులి మామిడి రాజు గారికి అంబేద్కర్ కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు



తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ముఖిమ్, చంద్రమౌళి, ప్రభాకర్, సత్యయ్య యాదవ్, బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం వారు, ఎస్సీ ఎస్టీ ఉపాదాయ సంఘం వారు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దుర్గమ్మ జాతర ఉత్సవాలు

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : జాతరోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో దుర్గామాత జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు జాతర ఉత్సవాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీత రెడ్డిని గ్రామ మాజీ సర్పంచ్ శివకుమార్ శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు.అధ్యక్షులు భోగచంద్రశేఖర్ మాజీ ఉపసర్పంచ్ కడారి నాగరాజు వార్డు మెంబర్లు మల్లేశం ప్రసాద్ మొగులయ్య దుర్గేష్. ప్రభు



గౌడ్. సత్యనారాయణ. కుమ్మరి నాగేష్. బిక్షపతి గౌడ్ విజయ్. గుండె అంజయ్య కుమ్మరి అంజయ్యతదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం బయలుదేరిన శివ భక్తులు

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోని శివ దీక్షాపరులు మండలం పాటు( 41) రోజులు అంత్యంత భక్తిశ్రద్ధలతో మాల ధరించి శివనామ స్మరణ చేస్తూ శివయ్య ధ్యానంలో గడిపారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని దీక్షా విరమణ పొందేందుకు ఇరుముడులతో శనివారం బస్సులో బయలుదేరారు.



# బొల్లారంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన అంతిరెడ్డి బాలసుబ్రమణ్యాం రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం లో కాంగ్రెస్ నేత అంతిరెడ్డి బాలసుబ్రమణ్యం రెడ్డి చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బీరప్ప బస్తీలో బసవరాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.అంతిరెడ్డి బాలసుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ బొల్లారం మున్సిపల్ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు చంద్రశేఖర్, ఆకుల కిరణ్, కౌన్సిలర్ బాలామణి రత్నం, బీరప్ప బస్తి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన భవాని శంకర ఆలయం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని భవాని శంకర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయంలో శివపార్వతులకు అర్చకులు నాగార్జున ఆచార్యులు అభిషేకం, రుద్రాభిషేకం, శనీశ్వరుడి తైలాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.శివనామ స్మరణతో బొల్లారం మున్సిపల్ వీధులు మార్మోగాయి.

# జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఇటీవల బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో కార్ల్ మర్క్స్ జాతీయ అవార్డు అందుకున్నారు.బోనగిరి రూపేష్ కు జాతీయ అవార్డు రావడం పట్ల ఏఐవైఎఫ్ సంఘం మండలాధ్యక్షుడు దొంతరవేణి మహేష్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం ఏఐవైఎఫ్ సంఘం సభ్యులు బోనగిరి రూపేష్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఏఐవైఎఫ్ నాయకులు బోనగిరి శ్రవణ్,అంతటి రాకేష్,అలీసాబ్,బాబు,చందు,నరేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీపడుతున్నారు



అందోల్ మెజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జోగిపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న మహిళా హోంగార్డు సునీత కు పట్టణ ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః (ఆడవారు ఎక్కడ గౌరవంచ బడతారో అక్కడ దేవతలు విహరిస్తారు) అని అన్నారు.నేటి కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు.మారుతున్న కాలంతో పాటు మహిళలు కూడా అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారు అని చెప్పారు. అతివలు ఎందులోనూ తక్కువ కాదంటూ తమ ప్రతిభను కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ గౌస్, సిబ్బంది శ్రీనివాస్, సంజీవ్ కుమార్, సంతు, శ్రీశైలం, యాదగిరి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ పాలాభిషేకం

**-పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**
**-అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆడపడుచులందరికీ ప్రధాని నరేంద్ర మోదీ వంట గ్యాస్ సిలిండర్ పై రూపాయలు 100 తగ్గించిన సందర్భంగా సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ గారికి పాలాభిషేకం నిర్వహించి సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరి తరపున మోదీ గారికి కృతజ్ఞతలు తెలియజేయశారు. దీనిని ఉద్దేశించి పులి మామిడి రాజు మాట్లాడుతూ మోదీ గారు మనదేశ మహిళలందరికి కూడా ఎన్నో రకాల ఉచిత పథకాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నారిశక్తివందనం అనే కార్యక్రమం ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు, చేతి వృత్తుల వారికి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి పనిముట్ల కొరకు లోన్స్ అందించడం, చేనేత కుటుంబాలకు చేయూత నివ్వడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అదేవిధంగా ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోదీ గారిదేనని కొనియాడారు. మరొకసారి గ్యాస్ పై 100 రూపాయలు తగ్గించి మహిళలకు శుభవార్తను తెలియజేశారన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓదెల మాణిక్ రావు, కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, సురేందర్, పట్టణ మరియు మండల అధ్యక్షులు ద్వారక రవి, శ్రీనివాస్, సుధాకర్, పాపన్న, శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా నాయకులు బొర్ర ప్రవీణ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఈశ్వరి, మీనా గౌడ్, మాధురి, పుణ్యవతి, తేజస్విని, వి శ్రీశైలం, ఆదిత్య, సందీప్, నల్ల సాయికిరణ్, కచల హరీష్, రవికుమార్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేద్దాం గులాబీ జెండా ఎగురవేద్దాం

**-కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



బెజ్జంకి,సూర్యన్యూస్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేసి ఎంపీ అభ్యర్థిగా బోయినపల్లి వినోద్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎన్నికల్లో గెలిచిన వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేస్తుందని విమర్శించారు.హామీల అమలు కై బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.గత ఎన్నికల్లో ఎంపీగా బండి సంజయ్ గెలిచి నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకోచ్చారో చెప్పాలన్నారు.చేసిందేమి లేక బీఆర్ఎస్ పై అర్థం లేని విమర్శలు చేస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కి ప్రజలే ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడోద్దని ఎల్లవేళలా అందరికీ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే రసమయి తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,శ్రీనివాస్ గుప్తా,బోయినపల్లి శ్రీనివాస్ రావు,హన్మాండ్ల లక్ష్మారెడ్డి,ఎలా శేఖర్ బాబు,కచ్చు రాజయ్య,బిగుల్ల మోహన్,బోనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం నియంత్రణకు... ప్రత్యేక చర్యలు



మొదటిపేజీ తరువాయి...

పాశ మైలారం పారిశ్రామికవాడ లో అగ్ని ప్రమాదాల నివారణ కోసం పారిశ్రామికవేత్తలు సొంతంగా ఏర్పాటు చేసిన 3 ఫైర్ స్టేషన్ లను ప్రభుత్వ ఆధీనంలో చేసుకొని అదనపు సిబ్బందిని నియమించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పారిశ్రామికవేత్తలు చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మరియు వివిధ పరిశ్రమల సహకారంతో ఖఖఖ భాగస్వామ్యంతో నిర్మాణం.కాలుష్య నియంత్రణ మండలితో ఒప్పందం కుదుర్చుకున్న రాంకీ ప్రైవేట్ సంస్థ.ఫార్మా, కెమికల్ రసాయనాలు తయారు చేసే సుమారు 60 రసాయన పరిశ్రమలకు రక్షణగా ఉంటుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.పారిశ్రామిక విత్తనాలు పరిశ్రమల ఏర్పడుతోపాటు కాలుష్య నియంత్రణను సామాజిక బాధ్యతగా తీసుకొని కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు





# చంద్ర బాబు పై విమర్శలు చేయడం సరికాదు

**టీడిపి మెదక్ పార్లమెంట్ అద్యక్షుడు రమేష్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్ రావు విమర్శలు చేయడం సరికాదని, బిర్ఆర్ఎస్ పది సంవత్సరాల ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజలకు, రాష్ట్రా అభివృద్ధి ఏం చేసిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇళ్లేందుల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ను నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు నాయుడు తెలంగాణలోని చాలా ప్రాంతాలను హైదరాబాద్ నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దిన ఘనత టిడిపి ప్రభుత్వాన్ని దేనని అన్నారు. సైబారాబాద్ సిటీని నిర్మించారని, హైటెక్ సిటీని నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మకమైన మైక్రోసాఫ్ట్, విప్రో, జీనామ్ వ్యాలీ, రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు, అటువంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలను మరెన్నో తీసుకొచ్చి లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబునాయుడని గుర్తు చేశారు. తెలంగాణ ఆదాయాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గణనీయంగా పెంచితే బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల్లో ఆ ఆదాయాన్ని లూటి చేసి, లక్షల కోట్ల రూపాయలను దండుకున్నారని హరిష్ రావుకు హితవు పలికారు. కాళేశ్వరం, మేడిగడ్డ పేరిట లక్ష కోట్ల రూపాయలను దిగమింగిన ఘనత మీదేనని, చివరకు అవినీతితో కాళేశ్వరం, మెడిగడ్డ కుంగిందని, తెలంగాణ ప్రజల ఉసురు కల్వకుంట్ల కుటుంబానికి తగులుతుందని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారం లేకపోయిన 20 సంవత్సరాల నుండి బలమైన కార్యకర్తలు, నాయకులు టిడిపి పార్టీలో ఉన్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన 3 నెలల కాలంలోనే భారాస పార్టీ చతికలపడిందని, ఎల్ఆర్ఎస్ పై ధర్నా చేసిన బిఅర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ కరువైందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు సరైన సమయంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబుపై విమర్శలు చేస్తే టిడిపి నాయకులు, కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. కేసీఆర్ తో సహా మీ పక్కనే కూర్చున్న నాయకులకు రాజకీయ బిక్ష పెట్టింది టిడిపి పార్టీయేనని గుర్తు తెచ్చు కోవాలన్నారు. చంద్రబాబును తిట్టి పబ్బం గడుపుకొనే రోజులు పోయాయని త్వరలో బి.అర్. ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. టిడిపి పాలనలోనే ప్రాజెక్ట్ లకు శంకు స్థాపనలు చేసి నీటి సరఫరా చేసింది చంద్రబాబు అన్నారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలంగాణలో బిఆర్ఎస్ ది ముగిసిపోయిన అధ్యయనమని పేర్కొన్నారు.

# ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వండి



సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి ; బీఎస్పీ తెలంగాణ అద్యక్షులు అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని కోరిన తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ గత 30 ఏళ్లుగా దళిత బడుగు బలహీన వర్గాల, బీసీ ల, మైనారిటీసంక్షేమ ము కోసం పోరాటం చేసిన నాకు మద్దత్తు ఇవ్వాల్సిందిగా బీఎస్పీ తెలంగాణ అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని పార్టీ కార్యాలయం లో కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. దీనికి ప్రవీణ్ కుమార్ సానుకూలంగా స్పందించి మద్దతు గా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.సానుకూలంగా స్పందించి మద్దతు ఇచ్చినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలను ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి చర్చించడం జరిగింది.బీ ఆర్ ఎస్ తో బీ ఎస్పీ పొత్తును స్వాగతించడం జరిగింది.ఇది మాన్యశ్రీ కాన్షిరాం ఆలోచన కు దగ్గర ఉందనిభవిష్యత్తు లో తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసంకేసీఆర్.. ప్రవీణ్ కుమార్ పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఇరువురు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మహిళా అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

## సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మహిళలు విద్యా,ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో ఎదిగినప్పుడే దేశం అన్ని రంగాలలో అభివృ ద్ధి చెందుతుందని ప్రముఖ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ ఉపాధ్యాయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సౌత్ ఇండియా అడ్వకేట్ జాక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళా శక్తిని గుర్తించి గౌరవించినప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. హైకోర్టు న్యాయవాది నవీన్ రాజ్ మాట్లాడుతూ... దేశవ్యాప్తం గా మహిళలపై జరుగుతున్న అఘాత్యాలను ఎదుర్కొనేందుకు ప్రతి బాలిక తప్పనిసరిగా కరాటే, కర్ర సాము, పలు విద్యల్లో శిక్షణ తీసుకోవాలని సూచించారు. సౌత్ ఇండియా అడ్వకేట్స్ జాక్ అధ్యక్షులు సుధా నాగేందర్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ, ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలను కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహిస్తున్నారని. ఇది మహిళలు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు. తమ సంస్థ సుప్రీంకోర్టు బెంచ్ ను హైదరాబాద్ తరలించేందుకు కృషి చేస్తుందని త్వరలోనే ఇది ఫలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖ ఎన్సిసి ఆఫీసర్, కస్తూర్బా గాంధీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మేజర్ డి.జయసుధ మాట్లాడుతూ... మహిళలు కుటుంబం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో తమ పట్ల కూడా వహించాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు, ఎప్పటికప్పుడు చెకప్ చేయించవచ్చు కొని వైద్య సలహాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, హైకోర్టు న్యాయవాదులు శ్రీధర్,ఫ్రాంక్లి వెంకటేశ్వర్లు, పి సతీష్ తో పాటు హైకోర్టు, సుప్రీంకోర్టు, జిల్లా కోర్టు న్యాయవాదులు మరియు మహిళా న్యాయవాదులు కూడా ప్రసంగించి మహిళా హక్కుల పట్ల జాగృతి పరిచారు. ఈ సందర్భంగా మహిళా రత్న అవార్డు – 2024ను మేజర్ డాక్టర్ డి జయసుధ చౌదరి, డాక్టర్ రుమిలా సీతారాం కుమార్ మరియు శ్రీమతి పరమేశ్వరి జగారిలకు ముఖ్య అతిథులు అందజేసి శాలువా ,మెమొంటో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్షిత ,మానస, నిందిత ,శాస్త్రి, వైష్ణవి,వాణి చందన, బత్తుల హేమంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సంత్‌శ్రీ కేమ్‌దాస్ మఠంలో ఘనంగా మహాశివరాత్రి పండుగ వేడుకలు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని చుడిబజార్‌లోగల చారిత్రాత్మకమైన సంత్‌శ్రీ కేమ్‌దాస్ మఠ్‌లోని శివాలయంలో ప్రతిష్టించబడిన ఆత్మ లింగంను పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, ఆత్మ లింగంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మహంత్ మన్నుస్వామి ఆధ్వర్యంలో మఠంలో భక్తులకు ప్రత్యేకంగా శ్రీఖండ్ ప్రసాద్‌ను వితరణ చేశారు. ఇక్కడి ఆత్మ లింగంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో బి.ఆర్.ఎస్. సీనియర్ నేత టి. ఓంప్రకాష్ సింగ్, డి.బి. అగర్వాల్,బచ్చు పహిల్వాన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మఠానికి విచ్చేసిన భక్తులను మఠాధిపతి మహంత్ మన్నుస్వామి ప్రత్యేకంగా ఆశీర్వదించగా, పూజారి సోను భక్తులకు తీర్థ,ప్రసాదాన్ని అందజేశారు.

# ప్రతి బస్తి కాలనీలలో అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

## గోపనపల్లి తండాలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి తండా లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి శనివారం డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పారిశ్లించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డులు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి తండా వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు



ఉంటాయని కాలనీ వాసులకు కలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు, శ్రీనివాస్,శేఖర్,నర్సింగ్ నాయక్, ప్రభాకర్, ప్రకాష్, వేణు, కృష్ణ, మహేష్ నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, గోపనపల్లి తండా వాసులు, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌ను సత్కరించిన గణేష్ కేసరి ఆర్గనైజర్ టి. ఓంప్రకాష్ సింగ్...



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాజ్యసభ సభ్యులుగా ఏన్నికైన ఎం. అనిల్‌కుమార్ యాదవ్‌ను గణేష్ కేసరి ఆర్గనైజర్ టి. ఓంప్రకాష్ సింగ్,సీనియర్ కాంగ్రెస్ లీడర్ బజ్జు గోపేలు ఏమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగాకల్సి అనిల్‌కుమార్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి శుభాకంక్షలు తెలియజేశారు.

# యువతి విషయంలో గొడవ....హత్యకు దారితీసింది

## మణికొండలో యువకుడు దారుణ హత్య

రాయదుర్గం,మేజర్ న్యూస్ : ఓ యువకుడి దారుణ హత్య మణికొండలో కలకలం రేపింది. మద్యం మత్తులో యువకుల మధ్య ఓ యువతి విషయంలో ఏర్పడిన వివాదం హత్యకు దారి తీసింది. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టోలిచోకీలో నివాసం ఉండే విశాల్ సింగ్ గతంలో.. మణికొండలో నివాసం ఉండే యువతిని ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. శుక్రవారం యువతి సోదరుడు శ్యామ్, విశాల్ సింగ్ కు ఫోన్ చేసిన మణికొండకు రమ్మన్నాడు. మణికొండలో విశాల్ సింగ్ తో కలిసి శ్యామ్ అతని స్నేహితులు భయ్యా, అర్జున్, సుమన్, రాజేష్,సోని, అరుణ్ లు మద్యం సేవించారు. మద్యం మత్తులో శ్యామ్ సోదరి విషయం వచ్చింది. దీంతో విశాల్ సింగ్ యువతి గురించి అసభ్యంగా మాట్లాడటంతో శ్యామ్ కు, విశాల్ కు మధ్య ఘర్షణ చెలరేగింది. శ్యామ్ అతని స్నేహితులు విశాల్ సింగ్ మీద కర్రలతో దాడి చేసి అతి క్రూరంగా కొట్టారు. స్థానికులు వెంటనే గొడవ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు వచ్చే సరికే శ్యామ్ అతని స్నేహితులు పరారయ్యారు. గాయపడిన విశాల్ సింగ్ ను పోలీసులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ విశాల్ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.

# శ్రీమహదేవ్-హనుమాన్ మందిరంలో ఘనంగా మహాశివరాత్రి పండుగ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నాంపల్లి ఆగాపురాలోని శ్రీమహదేవ్–హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షులు,బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికి తీర్థ,ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భజన మండలి తరపున ప్రత్యేకంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో శాస్త్రీ య దృక్పథం, విజ్ఞానశాస్త్రం పట్ల అలవర్చుకోవాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ బాపూనగర్ కాలనీలో శనివారం ఎమ్మాస్ ది స్కూల్ వారు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదు నుపెట్టేలా విజ్ఞాన ంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో కనబరచిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం స్కూల్ యాజమాన్యం కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించి మెమోంటో ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి దంపతులు బాపునగర్ కాలనీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, స్కూల్ స్టాఫ్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.





కాప్రా, మేజర్ న్యూస్.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల హెచ్ బీ కాలనీ ఫేజ్ –2 లో విఘ్నేశ్వర దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్ నాయుడు, ఉపాధ్యక్షులు రాజాచారి, సెక్రటరీ రమేష్, కోశాధికారి శివాజీ, జలగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కార్యకర్తల టీమ్ వర్క్ తో గెలుపు సులభం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్: చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం శంకర్ పల్లి మండలం మణి గార్డెన్ లో శంకర్ పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా మహమ్మరి నుండి భారత దేశాన్ని కాపాడిన గొప్ప నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.నేను రాజకీయాల్లోకి వచ్చింది కేవలం తెలంగాణా కోసం, రంగారెడ్డి జిల్లా కోసం .అధికార పార్టీ అవినీతిని ప్రశ్నించి వ్యతిరేకంగా అధికారం మిగిలి వుండగానే పార్టీ విడిచిపెట్టిన .దమ్మంటే కాంగ్రెస్ పార్టీ అబ్ కి బార్ రాహుల్ సర్కార్ అనమనండి. ఒక్క ఎంపి గెలిస్తే భవిష్యత్ మొత్తం మనదే. స్థానిక సంస్థల పదవులు మొత్తం మనవే.కాబట్టి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసే పార్లమెంటు ఎన్నికల్లో విజయం వైపు నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షులు రాములు గౌడ్, అసెంబ్లీ ప్రబారి రాజా వర్ధన్ రెడ్డి. స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్





నిజాంపేట్ మేజర్ న్యూస్ :నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలో 191ఎన్టీఆర్ నగర్ లో మహాశివరాత్రి సందర్భంగా శనివారం ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో దేవ స్థానంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్య క్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై స్వామి దీవెనలు తప్పక ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంజునాథ్, 28వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల రాము యాదవ్, 191ఎన్టీఆర్ నగర్ అధ్యక్షులు కృాఎష్ణ, ఉపాధ్యక్షుడు శోభారాణి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు మధు, రాజేష్ , శంబూ, పూర్ణ, మల్లారెడ్డి, అచ్యుత్, మల్లేష్, పవన్, నర్సింహా, ఉపేందర్, నర్సింహా నాయక్, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్‌మార్క్ విషయంలో ఢిల్లీ హైకోర్టు నుంచి ఉపశమనం పొందిన హొూగర్ కంట్రోల్స్

HOGAR
Live the future

హైదరాబాద్ మేజర్ న్యూస్ : డిజైన్-సెంట్రిక్ విధానం, పటిష్ఠ స్మార్ట్ హోమ్ సొల్యూషన్‌లకు ప్రసిద్ధి చెంది న ప్రముఖ అంతర్జాతీయ ఐఓటీ కంపెనీ హోగర్ కంట్రోల్స్, తన మాజీ డైరెక్టర్లు విజయ్ కుమార్ అనదాసు (యశ్), కరుణ్ కుమార్ అనదాసు (కరణ్ కుమార్) మరియు ఇతరులు పై ట్రేడ్‌మార్క్ కేసులో ఇంజెక్షన్ ఆర్డర్ పొందింది. మాజీ డైరెక్టర్ల కేసు బలంగా లేకపోవడం మరియు వారు తమ పొజిషన్ కు మద్దతుగా తగిన సాక్ష్యాలు లేదా వాదనలను అందించడంలో విఫలమైనందున హోగర్ కంట్రోల్‌కి అనుకూలంగా గౌరవనీయమైన ఢిల్లీ హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్‌ని ప్రకటించింది. సినిమాటోగ్రఫిక్ ఫిల్మ్ యొక్క కాపీరైట్ పై చొరబాటు ఉండేలా డిజిటల్ మరియు ప్రింట్ తో సహా ఏ రూపం, మాధ్యమం, ప్రకటనలలోనైనా వ్యాపారచిహ్నాలు మరియు అనుబంధిత మెటీరియల్‌లను ఉపయోగించడం లేదా పునరుత్పత్తి చేయడం నుంచి మాజీ డైరెక్టర్లు, సంబంధిత మూడో పక్షాలను నిషేధించింది మరియు ఉత్తర్వులు జారీ చేసింది. తప్పుదోవ పట్టించే కార్యకలాపాలను నిరోధించాల్సిన అవసరాలను నొక్కిచెప్పింది.

ఈ ఉపశమన ఉత్తర్వులు హోగర్ కంట్రోల్స్ సీఈఓ విష్ణు రెడ్డి మరియు హోగర్ కంట్రోల్స్ లోని అతని మొత్తం బృాఎందానికి ఒక గొప్ప విజయాన్ని సూచిస్తుంది, ట్రేడ్‌మార్క్ లతో అనుబంధించబడిన మేధో సంపత్తి హక్కులను మరియు బ్రాండ్ లోగోను కాపాడటానికి వీలు కల్పిస్తుంది. ఈ సందర్భంగా హోగర్ కంట్రోల్స్ ఇన్ కార్పొరేషన్ సీఈఓ విష్ణు రెడ్డి మాట్లాడుతూ , ఈ ఆర్డర్ ట్రేడ్ మార్క్ యాజమాన్యం గురించి మేం పదే పదే పదే చెబుతున్న దాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు మా కస్టమర్లు, విక్రేతలు మరియు హోగర్ కంట్రోల్స్ యొక్క మొత్తం బృాఎందాన్ని తిరిగి శక్తివంతం చేస్తుంది. ఇది మా విధానాలు మరియు అనుసరణల ద్వారా సమగ్రత, కార్పొరేట్ పాలన మరియు వినియోగదారుల రక్షణ యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. 2022 అక్టోబర్ లో, సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వియత్నామీస్ కంపెనీ లూమీతో కలిసి సైబర్ దాడులకు పాల్పడినందుకు మాజీ డైరెక్టర్లు విజయ్ కుమార్ ఆనందాసు (యష్), కరుణ్ కుమార్ అనదాసు (కరణ్ కుమార్) సహా నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. హోగర్ కంట్రోల్స్ గురించి: హోగర్ కంట్రోల్స్ ఇంక్. అనేది స్మార్ట్ సిటీలు, కమ్యూనిటీలు, భవనాలు, హాస్పిటాలిటీ, కమర్షియల్, లివింగ్ మరియు వర్కింగ్ స్పేసెస్ కోసం పటిష్ఠ పరిష్కారాలను అందించే డిజైన్-ఫస్ట్ విధానంతో ఉన్న అంతర్జాతీయ ఐఓటీ కంపెనీ. ఇది గృాఎహయజమానులు, రిటైలర్లు మరియు ప్రొఫెషనల్ ఇంటిగ్రేటర్‌లకు వినూత్నమైన, సహజమైన మరియు స్టైలిష్ ఉత్పత్తుల శ్రేణిని అందించడానికి అత్యాధునిక సాంకేతికత మరియు డిజైన్ ఆలోచనలను మిళితం చేస్తుంది. హోగర్ కంట్రోల్స్ ప్లగ్-అండ్-ప్లే సొల్యూషన్‌లను అందిస్తుంది. ఇది వినియోగదారు-స్నేహపూర్వక నియంత్రణను అందిస్తుంది మరియు గ్లోవ్ మాదిరిగా ప్రతి ఇల్లు, కార్యాలయం లేదా హోటల్ అవసరాలకు సరిపోయేలా అనుకూలీకరించవచ్చు.

# ఆత్మ గౌరవానికి ప్రతీక మహిళ



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్:ఆకాశంలో సగం , అవకాశంలో సగం అంటూ..ఆత్మగౌరవానికి ప్రతీకగా చరిత్రలో నిలిచిన మహిళలు ఎందరో... అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని సురభి కళా క్షేత్రమ్ వాయిస్ /స్పీచ్ వరాప్ లో మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన రచయిత్ర ,ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్ కవయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ...ఏ దేశముఖ చిత్రం మారాలన్న అందులో మహిళ పాత్ర చాలా ఉంటుంది.స్త్రీ సమానత్వమే సమాజ అభివృాఎద్ధికి మొదటి మెట్టు అన్నారు. మహిళా దినోత్సవం ఒక్కరోజు సంబరాలు జరపడం కాదు ప్రతి రోజూ స్త్రీలను గౌరవించాలన్నారు.కవయిత్రి, విశ్లేషకురాలు కళా తాటికొండ మాట్లాడుతూ...స్త్రీ గా తన బాధ్యతలను నిర్వహిస్తూనే ఇంటా బయటా సవాళ్ళను ఎదుర్కొంటూనే అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు నేటి మహిళలు. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తూప్రపంచాన్ని శాసించే స్థాయిలో మహిళలు ఉండాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు.అవనివా ..ఆయతనానివా అంటూ..మహిళ ఔన్నత్యాన్ని కవిత రూపంలో చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో వాయిస్ /స్పీచ్ వర్క్ డైరెక్టర్ డా సురభి రమేష్ మాట్లాడుతూ... సమాజంలో సవాళ్ళను ఎదుర్కోవాలంటేమహిళలకి భావ ప్రకటన ఎంతో అవసరమని, దాన్ని పెంపొందించే క్రమంలోనే, 30 రోజుల వాయిస్ స్పీచ్ శిక్షణ తో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.లైఫ్ మేనేజిమెంట్ కోచ్ డా సాయి ఆచార్య , ఆర్జే స్వాతిబొలిశెట్టి పాల్గొన్నారు.వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ అన్ని బ్యాచుల విద్యార్థులు ఆట పాటలతో అహుతులను అలరించారు.

## వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలి : శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : వినియోగదారుల అభీష్టం మేరకు వ్యాపారాన్ని నూతన అంగులతో అభివృాఎద్ధి పరచాలని నూతనంగా చేపట్టిన వ్యాపారం దినదినాభివృాఎద్ధి చెందాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఆకాంక్షించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపెట్ 27వ వార్డు కేవిఆర్ వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛాయిస్ చికెన్, మట్టన్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగ ఏర్పాటు చేసిన వ్యాపారం దినదినాభివృాఎద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన చికెన్ ను అందించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, యువ నాయకులు విష్ణు, భాను, మల్లేష్, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్

## – గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్; రాబోవు పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో భాగంగా ప్రజలకు భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం శనివారం గజ్వేల్ పట్టణంలో కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్, ఓల్డ్ గజ్వేల్, కోట మైసమ్మ టెంపుల్, పాండవుల చెరువు, ఎస్సీ కాలనీ, ఎల్లమ్మ టెంపుల్, శివాజీ స్టాచ్, పిడిచెడ్ రోడ్, హాస్పిటల్ చౌరస్తా, గుర్రపు బొమ్మ, కోర్టు చౌరస్తా, ప్రజ్ఞాపూర్ రోడ్, అంబేద్కర్ సర్కిల్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ గురించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ దానిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు, సిఐఎస్ఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఈ బాజా విద్యుత్ వాహనాల రేసింగ్ పోటీలు

## గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఈ బాజా సే ఇండియా విద్యుత్ వాహనాల పోటీలు శనివారం ముగిశాయి ఈ పోటీల్లో భాగంగా చివరి రోజు శనివారం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు వారి వారు తయారు చేసిన విద్యుత్ వాహనాల రేసింగ్ పోటీలలో తలపడ్డారు ముందుగా ఈ రేసింగ్ పోటీలను విష్ణు విద్యా సంస్థల చైర్మన్ విష్ణు రాజు విష్ణు విద్యా సంస్థల సెక్రెటరీ ఆదిత్య జెండా ఊపి ప్రారంభించారు అనంతరం ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు విద్యుత్ వాహనాలతో నాలుగు గంటల పాటు రేసింగ్ పోటీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా విష్ణు రాజు మాట్లాడుతూ ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గుతున్నాయన్నారు ఉద్యోగాలలో కోతలు ప్రారంభించినందున ఇంజనీరింగ్ లోని ప్రధాన



శాఖలు మళ్లీ డిమాండ్ పెరిగిందన్నారు అనేక కాలేజీల్లో కోర్ బ్రాంచ్ లు ఉపసంభరించుకున్నప్పటికీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీలో మాత్రం మరింత ప్రాధాన్యత ఇచ్చామన్నారు ఇంజనీరింగ్ విద్యార్థులు కాలేజీల్లో చదువుతున్నప్పుడే వాహనాల తయారీదారుల పాత్రను పోషించడం అభినందనీయమన్నారు ఈ బజాసే ఇండియా పోటీ వర్తమాన ఇంజనీర్లకు ఆచరణాత్మక జ్ఞానం అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు శనివారం జరిగిన ఈ భాగ్యశ్రీ ఇండియా 2024 అనేది దేశవ్యాప్త పోటీ కోసం ఇంజనీరింగ్ విద్యార్థులు అభివృద్ధి చేసిన 47 ఎలక్ట్రిక్ బగ్గిల ఓటు పరీక్ష ఈ బాజా కేటగిరిలో పోటీ జరిగిందన్నారు ఈ ఈవెంట్ యొక్క లక్ష్యం ఇంజనీరింగ్ విద్యార్థులకు తరగతి గది వెలుపల నేర్చుకునే అనుభవాన్ని అందిస్తుందన్నారు తెలంగాణలో తొలిసారిగా ఈ పోటీలు జరిగాయని దక్షిణ భారతదేశంలోని బి వి ఆర్ ఐ టి లు నిర్వహించడం జరిగిందన్నారు ఈ పోటీలలో ఈ పోటీలలో మొదటి బహుమతి డివై పటేల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆకుర్తి రెండవ బహుమతి పింప్రీ చిచ్వాడు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ రెండో బహుమతి శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ భీమవరం నిలువగా వీరికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రిన్సిపల్ సంజయ్ దుబి డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ రిలేషన్ సతీష్ చంద్ర పరుచూరి డాక్టర్ డివి రాజు ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనోనీత్ కుమార్ సింగ్ డిజిఎం కాంతారావు ఆయా విభాగాల అధిపతులు రాయుడు మురళీకృష్ణ మధుబాబు జగన్ కృష్ణారావు రాధిక సుజాత సంజీవరెడ్డి మేనేజర్ బాపిరాజు ఏ ఊరు అశోక్ రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కవులకు కళాకారులకు మెట్టినిల్లు





మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; సమాజాన్ని జాగృతపరిచేవి కళలని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి డి. ఎస్. పి రాజేష్ అన్నారు. ఏడుపాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి , ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి , చైర్మన్ బాలగౌడ్ పోలీస్ యంత్రాంగం తరపున డిఎస్పి డాక్టర్ రాజేష్ , ఏడి మైన్స్ జయరాజ్ సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశభక్తి ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సంబంధించిన జిల్లాలోని వివిధ కళాకారులు భరతనాట్యాలు , పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మిక భక్తి భావాన్ని ఇమిడింపు చేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి , డి. ఎస్. పి రాజేష్ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు. మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిపిస్తుందని అన్నారు. వారిలో ఉన్న ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమవుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమం ఇతర జిల్లా అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు





# సర్వే నెంబర్ 576 అక్రమ నిర్మాణాలు

మొదటిపేజీ తరువాయి...

భూమి కోర్టు పరిధిలో కేసు ఉన్న భూమి లో అక్రమ నిర్మాణాలు లు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం లేదు అని యజమాని వాపోయారు ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని స్థానిక స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ లోని ప్రజాప్రతినిధులు హస్తంతోనే అక్రమాల నిర్మాణాలు జరుగుతున్నాయని నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాల్ వ్యవహారం నడుస్తుందని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానర్, రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని అమీనుపూర్ లోని ఏ సర్వే నంబర్లు చూసినా కూడా అక్రమ నిర్మాణాలు అక్రమ కబ్జాలే కనిపిస్తున్నాయని సర్వే నంబర్ 576 లోని 30 గుంటల భూమి కబ్జా నుండి కాపాడాలని మున్సిపల్ కమిషనర్ విన్నవించుకున్న ఫలితం లేకుండా పోతుందని దీనిపై అధికారులు స్పందించకపోతే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని